
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 13-3-2025 పేజీలు : 12



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా...

## ఉద్యోగ నియామక పత్రాల అందజేత




# బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసన పక్షా సమావేశం

### ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్, మార్చి 12 (విజన్ ఆంధ్ర) : అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసన పక్షా సమావేశం జరిగింది. హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, పార్టీ ఎం ఎల్ ఏ లు,ఎం.ఎల్.సిలు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో అనుసరించాల్సిన వ్యూహంపై సభ్యులకు సిఎం దిశా నిర్దేశం చేశారు.

సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పలు సూచనలు చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు అని అన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవని, 15 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉంది. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలని, సభ్యులు ఖచ్చితంగా సభకు రావాల్సిందేనని అన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని ఎం ఎల్ ఏ లు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని సూచించారు.

కాశీ రెడ్డి నాయన ఆశ్రమ

## కట్టడాల కూల్చివేత దురదృష్టం

ముఖ్య మంత్రి గారూ!అన్న దాన సత్రాలను కూల్చడమేనా సంపద సృష్టి అంటే?

పవన్ కళ్యాణ్ గారూ!ఆశ్రమాలను కూల్చడమేనా సనాతన ధర్మం అంటే?

బిజెపి నాయకులారా! కాసినాయన ఆశ్రమ కట్టడాలను కూల్చడ మేనా హిందూ ధర్మ పరిరక్షణ అంటే?

మాజీ రాజ్యసభ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



కడప, మార్చి 12 విజన్ ఆంధ్ర )అన్న దాన సత్రాలను,ఆశ్రమాలను కూల్చాడమేనా సంపద సృష్టి,సనాతన ధర్మమా అని రాజ్య సభ మాజీ సభ్యులు,

12 పేజీలో...

## తప్పుడు కేసులు నిర్బంధాలతో ఉద్యమాలను అణిచి వేయలేరు

→ అమరుల త్యాగాలతో ఉద్యమాలు మరింత ముందుకు సాగుతాయి

→ సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

2 పేజీలో...

## రంగ రంగ వైభవం శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

.. హాజరైన ఎమ్మెల్యే, డిసిపి

.. గోవింద నామస్మరణతో మారు మ్రోగిన చిల్పూర్

స్టేషన్ ఘన్ పూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): రంగ రంగ వైభవం శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం. జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని ఈ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్త జనుల గోవింద నామస్మరణ మధ్య రంగ రంగ వైభవంగా జరిగింది.



2 పేజీలో...

## సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

జైనథ్ సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ

పిప్పర్ వాడ,పెన్ గంగా, బోరజ్ చెక్పోస్టులను పరిశీలించిన జిల్లా ఎస్పీ.

సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు

జైనథ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.



10 పేజీలో...

వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో

## 24 గంటల్లో 19 ఆపరేషన్లు

ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య



7 పేజీలో...

## "ఖని"5ఇంక్లైన్ పిడిఎస్ రైస్ స్వాధీనం...

గోదావరిఖనిరూరల్,మార్చి12(విజన్ఆంధ్ర)డీసీఎం వ్యాన్లో అక్రమంగా రవాణా చేస్తున్న79.50 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జోన్ గోదావరిఖని1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్ వద్ద,బుధవారం మంథని నుండి గోదావరిఖని మీదుగా మహారాష్ట్రకి వెళ్తున్న డీసీఎం వ్యాన్ (టీఎన్-02-యుఏ1517ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని,డీసీఎం వ్యాన్ లో తరలిస్తున్న సుమారు79.50 కేజీల బియ్యాన్ని స్వాధీనం పరుచుకుని వాటి విలువ సుమారు రూ .3,08,100 పట్టుబడిన నిందితుడు దేశెట్టి మారుతి తండ్రి మల్లయ్య,26,శ్రీపాద కాలనీ, మంథని, పరారిలో ఉన్న నిందితులు.రాచర్ల రమేష్,తండ్రి కమలాకర్,మంథని,సిరోంచకు చెందిన యెల్లంకి వీరన్,ఓదెల మహేందర్ తండ్రి వెంకటి,మంథని స్వాదినపరుచుకున్న 79.50 పిడిఎస్ రైస్,డీసీఎం వ్యాన్



నిందితున్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని1టౌన్ పోలీస్ల ఆదినములో ఉన్నాడు.

# దేవాలయ నిర్మాణం కొరకు భూమి పూజ



(విజన్ ఆంధ్ర ):12.మార్చ్, ఆర్ సి : బాన్సువాడ రూరల్ మండలం గుడిమి గ్రామ శివారు మంజీరా నది ఒడున శ్రీ గురు మాధవానంద సరస్వతి పీఠాధిచార్యులు పరమహంస పరి వ్రాదాకా చార్య శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో నిర్మించబడుతున్న శ్రీవారి హరా దేవి క్షేత్రం దేవాలయం. భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఈ కార్యక్రమంలో గుడిమి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి దేవాలయానికి విరాళం

కారేపల్లి,మార్చి 12(విజన్ ఆంధ్ర) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు కమిటీ చైర్మన్ గూగుల్ శ్రీను నాయక్ బుధవారం గంగమ్మ తల్లి దేవాలయానికి విరాళంగా రూ. 15వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ కారేపల్లి సుబ్బయ్య కుంట చెరువు ఒడ్డున నూతన నిర్మాణంలో ఉన్న గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధిలో తమ వంతు సహకారం సంతోషాన్నిచ్చిందని అన్నారు. హిందువుల సంస్కృతి సంప్రదాయాలకు దేవాలయాలు ప్రముఖ స్థానాన్ని పోషిస్తాయని వాటి అభివృద్ధిలో తమ సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని అన్నారు. కాగా ఇంతటి మహత్కార్యాన్ని చేపట్టిన



ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్వహణ కమిటీ సభ్యులు ఇమ్మడి తిరుపతిరావు,సీతారాములు,చెవుల లక్ష్మీనారాయణ, తోగర శ్రీను,రాచబంటి రామకృష్ణ పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవం... శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

### .. హాజరైన ఎమ్మెల్యే, డిసిపి

### .. గోవింద నామస్మరణతో మారు మ్రోగిన చిల్పూర్

...మొదటి పేజీ తరువాయి...

చిల్పూర్ గుట్టపై ఉన్న పద్మావతి సమైతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను గుట్టపై నుండి కళ్యాణ వేదిక పైకి ఊరేగింపుగా తీసుకువచ్చారు. వివిధ రకాల వాయిద్య కళాకారులు, వెంకటేశ్వర స్వామి, పద్మావతి, అలివేలు మంగ మొదలైన వేషధారణలతో ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదికకు తరలించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు కళ్యాణ క్రతువు నిర్వహించారు.

ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యనిర్వహణాధికారి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి భీమ్ శర్మ, సీఐ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి డిపిఓ స్వరూప రాణి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, సురేష్ కుమార్, నాయకులు మామిడాల లింగారెడ్డి, వంగాల జగన్మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, తాళ్లపల్లి సంపత్ కుమార్, రత్నాకర్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పెసరు రమేష్ లతోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలిచిన వారికి కొంగు బంగారం వీరభద్రస్వామి

- వైభవంగా ప్రారంభం కానున్న వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి కళ్యాణ మహోత్సవం
- ఆలయ పూజారి మూతి వీరభద్రం

కారేపల్లి,మార్చ్ 12(విజన్ ఆంధ్ర) : గిరిజన ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ పూజారి మూతి వీరభద్రం అన్నారు. సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీ పరిధిలో వేంచేసియున్న శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవస్థానంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు శివ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడుతుందని ఆలయ పూజారి తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గం10 నిమిషాలకు గణపతిపూజ,కలశస్థాపన, అఖండ దీపం రాత్రి 7 గం 9 నిమిషాలకు ఉత్తరాభాద్ర నక్షత్రాయుక్త కన్యా లగ్న పుష్కరాంశమున శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము అనంతరం శనివారం సాయంత్రం 6 గం 50 నిమిషాలకు రథ సేవ,ఆదివారం ఉదయం 10 గం 26 నిమిషాలకు కుంకుమ పూజ,సాయంత్రం 3 గం 32 నిమిషాలకు బోనాలు,సాయంత్రం 6 గం 50 నిమిషాలకు అగ్నిగుండ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని



తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ పూజారి మూతి వీరభద్రం కోరారు.

# తప్పుడు కేసులు నిర్బంధాలతో- ఉద్యమాలను అణిచి వేయలేరు

- అమరుల త్యాగాలతో ఉద్యమాలు మరింత ముందుకు సాగుతాయి

## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

జనగామ మార్చి 12( విజన్ ఆంధ్ర )బుధవారం రోజున జనగామ జిల్లాకేంద్రంలోని ఏసి రెడ్డి నగర్ లో 2021 ఆగస్టు 28న అమరజీవి ఎసిరెడ్డి నరసింహారెడ్డి సంస్మరణ సభ సందర్భంగా నాటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సిపిఎం ఎదుగుదలను సిపిఎం పోరాటాలు ఉద్యమాలను అణిచివేయాలని కుట్రపూరితంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అక్రమంగా తనతోపాటు మరో 16 మందిపై పెట్టించడం జరిగింది. ఈ విషయం జిల్లా ప్రజలందరికీ తెలిసిందే గత నాలుగు సంవత్సరాల పాటు కొనసాగిన విచారణలో సరియైన సాక్షాదారాలు లేనందున ఈరోజు హనుమకొండలోని ఉమ్మడి జిల్లా జిల్లా కోర్టు కేసును కొట్టివేసింది అని సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సిపిఎం జనగామ జిల్లాలో పోరాటాలు రైతాంగ పోరాటాలు స్థానిక సమస్యలపై అనేక సంవత్సరాలుగా పట్టణంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు రాస్తారోకోలు ధర్నాలు భారీ ర్యాలీలో సభలు నిర్వహించిందని సిపిఎం ఎదుగుదలను అణచివేయాలని చూసిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆశ అడియాశలు అయ్యాయి జనగామలో తన అడ్రస్ లేకుండా పోయాడని ఈ సందర్భంగా తెలిపారు కమ్యూనిస్టులను అనుచాలని చూస్తే అది ఎవరి తరం కాదని కమ్యూనిస్టులు కేసులకు జైలుకు నిర్బంధాలకు భయపడరని పునరుద్ఘాటించారు అమరుల త్యాగాలు పోరాటాలతో జనగామ




ప్రాంతంలో సిపిఎం ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయి ప్రజా సమస్యల పరిష్కారంలో అగ్ర భాగాన సిపిఎం ఉంటుందని వివరించారు. కేసు వాదించిన సీనియర్ న్యాయవాది ఎన్నాంశెట్టి వేణుగోపాల్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సిపిఎం నాయకులు మారుబోయిన మల్లయ్య పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత బూడిది అంజమ్మ వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్ గుంటి పెల్లి బాలరాజు పల్లెర్ల శంకర్ చీర రజిత బిట్ల లచ్చమ్మ మేడ నరసింహులు గుండె విజేందర్ మంద నరసింహులు కొత్తపల్లి మధు తదితరులు పాల్గొన్నారులి


# యువజనకాంగ్రెస్ భద్రాద్రికొత్తగూడెంజిల్లాఇన్చార్జిగా జెర్రిపోతుల అంజని నియామకం

నేలకొండపల్లి మార్చి 12(విజన్ ఆంధ్ర)ప్రతినిధి : నేలకొండపల్లి మండలానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి. ఈ సందర్భంగా అంజనీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జెక్కిడి శివ చరణ్ రెడ్డికి, తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి కి,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ భాయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను యువజన కాంగ్రెస్ ద్వారానే ప్రజల్లోకి తీసుకెళ్లాలని. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉద్యోగ నియామకాలు. రైతు రుణమాఫీ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని. ఒక్క ఉద్యోగ నియామకాలు కూడా జరపలేదని. నిరుద్యోగులను మోసం చేసిందని అంజని తీవ్రంగా విమర్శించారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కూడా ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అంజని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి సహించలేక అవాకులు చవాకులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు.

# నేడే వెంకటేశ్వర స్వామి కళ్యాణం



కారేపల్లి,మార్చి 12(విజన్ ఆంధ్ర) : శ్రీలక్ష్మీ పద్మావతి సహిత వెంకటేశ్వరస్వామి కళ్యా ణం నేడు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య తెలిపారు.ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమై,పది గంటల 15 నిమిషాలకు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని,తీర్థ ప్రసాదాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.సాయంత్రం 6గంటలకు స్వామి వారిని పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు

## రేఖల రాందాస్ కు మండల నాయకులు

# ఘన నివాళి

## -హాజరైన వివిధ పార్టీల నాయకులు



యాదాద్రి మార్చి 12 వలిగొండ (విజన్ ఆంధ్ర) మాజీ సర్పంచ్ రేఖల రాందాస్ గౌడ్ దశదినకర్మ బుధవారం మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో వారి కుమారులు ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు హాజరై రాందాస్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రేఖల బాలరాజ్ పిఎసిఎస్ చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ రమేష్ రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వివిధ పార్టీల నాయకులు బంధువులు పాల్గొన్నారు

## బి.ఆర్.ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



శివంపేట మార్చ్ 12 ( విజన్ ఆంధ్ర) : శివంపేట మండలం పోతుల బొగుడ గ్రామనికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త చాకలి శేఖర్ పెద్దమ్మ మృతిచెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా కార్యకర్త కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందచేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పత్రాల ప్రశాంత్ గౌడ్ ,మల్కాని నాగరాజు గౌడ్ ,చింతల శివకుమార్ ,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హయాంలోనే రోడ్లకు మహర్దశ

▶నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

▶జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

శివంపేట మార్చ్ 12(విజన్ ఆంధ్ర): శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,తదితరులు హాజరై సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు నేడు మహర్దశ వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు,తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని,ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ విధంగా అన్ని గ్రామాలను సముచితంగా అభివృద్ధి పరుస్తామని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ప్రతినిత్యం ప్రజలో ఉంటూ సమస్యలను ప్రజల అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు కోసం అధికారులు ఆదేశించడం జరుగుతుందని ఆవుల రాజిరెడ్డి అన్నారు.రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతులు ఆధైర్యపడవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి,దొంతి రెడ్డి నరసింహారెడ్డి,లక్ష్మీకాంతం సుధీర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్,సురేందర్



రెడ్డి, వెంకటరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్బర్,వారాల గణేష్ లచ్చిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,దుష్యంత్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,హనుమంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,మాణిక్ రెడ్డి,వజ్జా శీను,బాసంపల్లి ప్రభులింగం గౌడ్, కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్ గౌడ్,అరుణ్,సోను వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

గద్వాల మార్చి 12 (విజన్ ఆంధ్ర) : మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళ సాధికారతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, జిల్లాలో 30 నుండి 40 మంది మహిళా అధికారులు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇందులో జిల్లా అధికారులుగా, ఎంపీడీవోలు, తహసిల్దార్ లుగా విధులను నిర్వహిస్తున్నారని, రాజకీయంగా కూడా మహిళలు రాణించేందుకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలుగా రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే కోటాలలో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆకాంక్షించారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించి, మహిళా అభివృద్ధికి

తోడ్పడాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం ఉచిత సేవలు, విద్య, ఉపాధి అవకాశాలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారత కోసం 33 శాతం విద్యా అవకాశాలు, 33 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రోత్సహించబడు తోందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కొరకు అవగాహన కల్పించి, బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. మహిళలకు తగిన విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందించడంతో పాటు, వారి ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన హక్కులు పొందుతూ, తమ ప్రతిభను చాటుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా



దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, ఆ దిశగా మహిళలకు వారి అభిరుచి మేరకు సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం జరుగుతుందని అన్నారు. మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు మహిళా సాధికారతకు తోడ్పడాలని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిందని, పురాణాలలో కూడా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందని అన్నారు. మహిళలు, గర్భిణి స్త్రీలు ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంచి పౌష్టిక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నాను. మహిళలు ఆరోగ్యంగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని, సతి సహగమనం నుండి వీర నారులుగా మహిళలు అభివృద్ధి చెందారని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ఉండకూడదని, ఇందిరాగాంధీ లాంటివారు దేశాన్ని పాలించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కలిగిస్తే ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందే విధంగా మహిళలు ముందుకు సాగుతారని అన్నారు. కుటుంబంలో కొడుకుతో సమానంగా కూతురును చూసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విజేతలకు, మహిళ ఉద్యోగినులకు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, డీసీపీఓ నర్సింలు, మహిళా అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లకు శుభాకాంక్షలు....

మేడిపల్లి,మార్చి12(విజన్ ఆంధ్ర) : జాతీయ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు గా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్,గడ్డం ఇందుజా రెడ్డికి నియామక పత్రాన్ని అందించారు.ఈ సంధర్భంగానియమితులైన ఇంచార్జులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్ శుభాకాంక్షలు తెలిపారు.ఎల్లవేళలా ఇంచార్జ్ లకు అందబాటులో యూత్ కాంగ్రెస్ పని చేస్తుందన్నారు.

మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోమ్మక్ అజయ్...



# రైతుల అనుమతి లేకుండా రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టవద్దు

## బల్మూర్ తహసిల్దార్ ఎస్ఐలకు ఉన్నతిపత్రం అందజేత



అచ్చంపేట మార్చి 11( విజన్ ఆంధ్ర) : ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామసభ తీర్మానం లేకుండా రైతుల అనుమతి లేకుండా రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం
బల్మూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ఉమామహేశ్వర జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు నిరసన తెలియజేస్తూ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా బల్మూర్ పోలీస్ స్టేషన్లో కూడా రైతులు విన్నతి పత్రం అందజేశారు
ఈ సందర్భంగా రైతు పక్షాన పోరాట వేదిక నాయకులు సీతారామరెడ్డి మాట్లాడుతూ.. ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతాల్లో రైతుల అనుమతి లేకుండా రిజర్వాయర్ శంకుస్థాపన ఎట్లా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వము ఎలాంటి సర్వేలు గానీ తవ్వకాలుగాని చేపట్టొద్దని హైకోర్టులో కేసు వేశామని వాటి కాపీని తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. రైతు పోరాటానికి సంఘీభావంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పర్యావరణాన్ని కాపాడాలని ఒక ఎకరం రెండు ఎకరాల భూమి ఉన్న పేదోడి భూమిని లాక్కొని భారీ ప్రాజెక్టులు నిర్మాణం చేయడం అవసరమా అని ప్రశ్నించారు ఒకవేళ ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం చేయాలంటే రుసుల చెరువును రిజర్వాయర్ గా మార్చాలని అన్నారు అక్కడ రిజర్వాయర్కు అటవీశాఖ అనుమతులు ఇవ్వడం కుదరదని పాలకులు చెబుతున్న మాట నిజమా అటవీ ప్రాంతంలో ఖనిజ నిక్షేపాలు యురోనియం లాంటి తవ్వకాలను చేపట్టినప్పుడు పర్యావరణం దెబ్బతినదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా పునర్ ఆలోచన చేసి ఈ ప్రాంత రైతులు నష్టపోకుండా రిజర్వాయర్ నిర్మాణం చేసేటందుకు రిసల్ట్ చేరువుని రిజర్వాయర్ చేయాలని వారు అన్నారు. రైతుల అనుమతి లేకుండా శంకుస్థాపనలు చేసి భయభ్రాంతులకు గురిచేయడం పోలీసు బలగాలతో ప్రాజెక్టు నిర్మాణం చేయడం సరైనది కాదని చేస్తున్న సర్వేలను వెంటనే ఆపాలని లేనిచో రాబోయే కాలంలో రిజర్వాయర్ వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. బల్మూరు స్థానిక ఎస్సై గారికి వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో రుగుమారెడ్డి,వెంకట్ స్వామి ఇంద్రసేనారెడ్డి శివశంకర్ నాగయ్య మధు, శంకర్, శ్రీను తిరుపతయ్య బాలయ్య వెంకటయ్య బాలస్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన తరిగొప్పుల గ్రామా రైతులు

### ఓపెన్ కాల్వ ద్వారా నీళ్లు అందించాలని వినతిపత్రం

తరిగొప్పుల/ జనగామ మార్చి 10 విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున జనగామ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో తరిగొప్పుల గ్రామ పంచాయతీకి చెందిన జెగ్గయ్యపేట, కనిళకుంట కాలనీ వాసులు కొయ్యాడోళ్ళ కుంట నుండి శ్రీపతిపల్లి కొత్తకుంట వరకు ఓపెన్ కాలువ ద్వారా నీళ్లు అందించాలని కోరుతూ జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది పల్ల సానుకూలంగా స్పందించి చేసే నీళు ఓపెన్ కాల్వ ద్వారా వచ్చే విధంగా తోడ్పడుతా అని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి, మార్చి 10(విజన్ ఆంధ్ర): నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజనులు మృతి చెందడంతో తండావాసులు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన హాట్యా తండాలో చోటుచేసుకుంది. పాలకుర్తి మండలం లోని హాట్య తండా గ్రామం దాసుగూడెం తండాలో కునుసోతు స్వామి నాయక్ మృతి చెందగా ఆయన కుటుంబానికి కుటుంబానికి తండా యువకులు, పెద్దలు రూ. 41000లు, 25కిలోల బియ్యం సహాయం చేశారు. ఆర్థిక సాయం చేసిన వారిలో కునుసోతు శ్రీరామ్, కునుసోతు అనిల్, కునుసోతు ప్రమిల్, కునుసోతు రాజ్ కుమార్, కునుసోతు కుమార్, కునుసోతు చందులాల్, చిరంజీవి, డాక్టర్ గౌడ్, నాందేవ్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు.

# సీఎం సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే



స్టేషన్ ఘన్ పూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): ఈ నెల 16న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై పాలకుర్తి రోడ్ శివునిపల్లి లో సభా స్థలాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్లు, డీసీపీ లతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సభా ఏర్పాట్ల పై అదకారులకు పలు సూచనలు, సలహాలు చేశారు, ప్రధాన సభా వేదిక ఎక్కడ ఉండాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, శంకుస్థాపనలకు సంబంధించిన శిలాఫలకాలు ఎక్కడ ఏర్పాటు చేయాలి, మహిళా సంఘాలకు అందించనున్న ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉంచాలి, సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీటింగ్ ఏర్పాటు ఎలా చేయాలి, వివిఐపీ, మీడియా గ్యాలరీ ఏర్పాటు, వివిఐపీ పార్కింగ్ ఎక్కడ ఉండాలి, హెలి ప్యాడ్ నుండి సీఎం కాన్వాయి ఏ రూట్ లో రావాలి అనే అంశాలపై అధికారులతో కులాంకుశంగా చర్చించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు వచ్చేందుకు ప్రజలు చాలా ఉత్సాహంగా ఉన్నారని 50వేల పైచిలుకు ప్రజలు సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు వంటి వాటిని అందరికి అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలేత్తకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, వివిధ శాఖల ఎస్ఈలు, డీఈలు, జిల్లా అధికారులు, ఏసీపీలు, సిఐలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ

స్టేషన్ ఘన్ పూర్, మార్చి 11 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో తాటికొండకు చెందిన ఎండి మగ్దుమ్మ్ అలీ తల్లి మరియు కీసర యాదవ రెడ్డి మరణించగా ఆ రెండు కుటుంబాలను మండల మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బేతి జైపాల్ రెడ్డి, బేతి రామచంద్రారెడ్డి, బూసిరెడ్డి మల్లారెడ్డి, చల్లా రాజేష్ రెడ్డి, బర్మ రాజయ్య, అక్కేనపల్లి చిరంజీవి, మారపాక నందు, సిద్దుల అరవింద్, పాలకుర్తి నాగరాజు, దామెర శ్రీను, బలిజ రాజు, పులి రవి, బొల్లం నాగరాజు, మేకల అనిల్, కాసర్ల తిరుమలేష్, బూస రాకేష్ తదితరులు ఉన్నారు.



# తానేదార్ పల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



స్టేషన్ ఘన్ పూర్, మార్చి 12 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తానేదార్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బధవారం స్వయంపాలన ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.పవన్ కుమార్ ప్రధానోపాధ్యాయులుగా, దర్శిని, అప్సియ, శ్రీనిధి, దనుష్, రాకేష్ లు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి.వినోద విద్యార్థులను మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, భోదన విలువలు పెరుగుతాయని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.శ్రీలత, యం.దేవెందర్ రెడ్డి, కె.రాజు, అంగన్వాడీ టీచర్ సంధ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా సురేష్ నియామకం



యాదాద్రి మార్చి 12 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మూడోసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ ని యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా నియమించినట్లుగా యువజన కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్షులు ఉదయభాను చిబ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది,సయ్యద్ ఖలీద్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఇంచార్జి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి బూతు స్థాయిలో కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా వారధి లాగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేపించడంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తానని నా మీద పెట్టిన నమ్మకాన్ని నిర్వర్తిస్తానని తెలియజేశారు.గతంలో కూడా కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాల నుండి యువజన కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయిలో పార్లమెంట్ స్థాయిల్లో మరియు రాష్ట్రస్థాయిలో పలు పదవులలో పనిచేసిన అనుభవం ఉంది గత 2023 శాసనసభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా మరియు 2024 భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేసి ఎన్నికల్లో కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలను నాయకులను సమన్వయపరిచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో హామీలను ఇంటింటి ప్రచార కార్యక్రమమును నడిపించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు. డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో రాష్ట్రంలో రెండవ స్థానంలోకి రావడం జరిగింది అని తెలియజేశారు

# శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



యాదాద్రి మార్చి 12 వలిగొండ (విజన్ ఆంధ్ర) పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాలనీ గౌరవ అధ్యక్షునిగా వాకిటి అనంతరెడ్డి, అధ్యక్షునిగా భీమిడి యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కోన్ వాకుల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్, కోశాధికారిగా మారోజు పోషణచారి,సభ్యులుగా బత్తిని పాండు గౌడ్ ఎడ్ల నవీన్ రెడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన తాను జడ్పిటిసి మరియు ఎన్ఆర్ఈజీఎస్ నిధులనుండి సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాలనీలో విధి లైట్స్ ఏర్పాటు చేయడంతో పాటు కాలనీలో కమ్యూనిటీ హాలుకు జెడ్పిటిసి నిధులను మంజూరు చేయించి పనులు జరుగుతున్నాయని కాలనీవాసుల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నూతన కమిటీ కూడా కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఎన్నికైన కమిటీకి కాలనీవాసులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలుముల మల్లారెడ్డి, కణతాల అశోక్ రెడ్డి, మారోజు అనిల్ కుమార్, వేముల వెంకటేష్, కౌకుంట్ల బాల్ రెడ్డి, ఆరూరు నరసింహ తదితరులు పాల్గొన్నారు

## స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన నారాయణహై స్కూల్ షంషి గూడ బ్రాంచ్: ప్రిన్సిపల్ వసుప్రద

## నేటి బాల బాలికలే రేపటి పౌరులు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 12: ప్రతి విద్యార్థి కి చిన్నతనం నుండే సొంతంగా ఆలోచించి అదే ఆలోచని ముందుకు వెళ్లే విధంగా తీర్చిదిద్దాలని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు..

స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ అనే నూతన వరవడికి శ్రీకారం చుడుతూ తమ పాఠశాల విద్యార్థులకు ఏ ఏ రంగాలలో వారికి ఆసక్తి ఉంది అనే విషయాన్ని కనుగొని అదే రంగానికి సంబంధించి విద్యార్థులను ముందుకు ప్రోత్సహించే విధంగా పాఠశాల యాజమాన్యం సదస్సు నిర్వహించి అందులో విద్యార్థుల తల్లిదండ్రులను సైతం భాగస్వాములను చేయడంతో పిల్లలు ఇలా చదువుతున్నారు అని



తెలుసుకోవడానికి తల్లిదండ్రులకు ఈ ప్రోగ్రాం వల్ల ఎంతో తెలుస్తుంది అనడంలో సందేహమేమీ లేదు ఇలాంటి ప్రోగ్రాంలో నారాయణ స్కూల్ ఇంకా ఎన్నో జరపాలని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు తల్లిదండ్రులకు సైతం ఈ విధంగా ఏర్పాటు చేయడంలో తల్లిదండ్రులు మరియు పిల్లలు ఎంత సంతోషించారు ముఖ్య అతిథిగా పాల్గొనిన వారు కెపిహెచ్బి జోన్ ఏజీఎం విజయంతి ఈ కిడ్స్ ఆర్ అండ్ డి అబేధా కోఆర్డినేషన్ సోనియా ప్రిన్సిపల్ వసుప్రద వైస్ ప్రిన్సిపల్ సుజాత తదితర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి దర్యాప్తు వేగంగా చేయాలి..

▶ సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ..




సూర్యాపేట మార్చి 12:(విజన్ ఆంధ్ర) పోలీస్ స్టేషన్ లు సందర్శనలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు,పోలీస్ స్టేషన్ నిర్వహణను, రిషెప్షన్ నిర్వహణ, ఫిర్యాదుల నమోదు పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సీసీఎస్ విభాగాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి దర్యాప్తు వేగంగా చేయాలని ఆదేశించారు. పిర్యాధుదారులకు భరోసా కల్పించాలని అన్నారు.ఎస్పీ వెంట సూర్యాపేట పట్టణ ఎస్ ఐ లు ఆంజనేయులు,ఏడుకొండలు, ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరామ్, సిబ్బంది ఉన్నారు.

# డంపింగ్ యార్డు ఏర్పాటు తగదు




నర్సాపూర్, మార్చి 12: (విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) ప్యారా నగర్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. నర్సాపూర్ లోని ఆర్టీసీ బస్ స్టాండ్ యెదుట నిర్వహిస్తున్న దీక్షల్లో బుధవారంనాడు బిజెపి నాయకుడు రాజేందర్ , బి ఆర్ ఎస్ నాయకుడు నగేష్, హోలియ దాసరి సంఘం రాష్ట్ర నాయకుడు యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చని చెట్ల మధ్య డంపింగ్ యార్డు ఏర్పాటు చేయతలపెట్టిన ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

# నెట్టెంపాడు 104 ప్యాకేజి కింద ఎండిన వరి పంటను పరిశీలించిన బిజెపి నాయకులు

## నెట్టెంపాడు ఎండిన కాలువ లో క్రికెట్ ఆడి నిరసన తెల్పిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



గద్వాల మార్చి 12 (విజన్ ఆంధ్ర) : బిజెపి మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ రైతుల కోసం గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు రెండు లక్షల ఎకరాలకు నీరు అందించే లక్ష్యంగా ఆరోజు నెట్టెం పాడు ప్రాజెక్టు పనులను 90%శాతం పనులను పూర్తి చేయడం జరిగింది. కానీ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం మిగిలిన పనులు కూడా పూర్తి చేయకుండా రైతులను నట్టేట ముంచారు. వాస్తవంగా ర్యాలం పాడు 4టి ఎమ్ సి లు ,గుడ్డేం దొడ్డి 1టి ఎమ్ సి, తాటికుంటా 1.45టి ఎమ్ సి ,ముచ్చోనిపల్లి 1.45 టి ఎమ్ సి,నాగర్ దొడ్డి 0.69 టి ఎమ్ సి లు ఉండాలి. కానీ ఏ రిజర్వాయర్ కూడా పూర్తి సామర్థ్యం లేకుండా రైతులను మోసం చేస్తున్నారు.

పూర్తి సామర్థ్యం నిండితే ఖరీఫ్ కు 2 లక్షల ఎకరాలు, రబికి లక్ష ఎకరాలు నీళ్లు అందుతాయి. కానీ ఖరీఫ్ లో లక్ష ఎకరాలకు రబి కు అధికారుల లెక్క ప్రకారం 24 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయని అన్నారు. కానీ రైతుల పరిస్థితి ఏంది?..

గద్వాల్, అల్లంపూర్ కు పూర్తిస్థాయి నీళ్లు అందాలంటే 104 ,105, 106, 107 ప్యాకేజీలు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. 104 ప్యాకేజ్ పూర్తి చేసి కొండాపురం, కేటి దొడ్డి, నందిన్నె, ఇర్కి చెడు, చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇవ్వాలని అన్నారు. 107 చివరి ఆయకట్ట అయినా బలిగేరా, గట్టు, మాచర్ల, ఇందువాసి, బొయలగూడెం నీళ్లు ఇవ్వాలని అన్నారు.

99, 100 ప్యాకేజీ పూర్తి చేసి 70 వేల ఎకరాలకు నీళ్ళందించాలి. గట్టు ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేసి ఖరీఫ్ కు రెండు లక్షల ఎకరాలు, రబికు ఒక లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో రైతుల పక్షాన పాదయాత్రతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.


ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, మాజీ అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, మండల అధ్యక్షులు శ్రీపాద రెడ్డి చెనుగోని పల్లి శ్రీను, కెటి దొడ్డి మండల నాయకులు హోనిమి రెడ్డి, ఎర్ర బీమ్ రెడ్డి, నల్లారెడ్డి,మైలగడ్డ రాముడు, సాయన్న, రాముడు ,దేవేందర్ రెడ్డి కృష్ణకాంత్ వాచానయక తదితరులు ఉన్నారు.

## అస్థి పన్ను బకాయిలు చెల్లించిన గౌడ సంఘం నాయకులు



మేడిపల్లి,మార్చి12(విజన్ ఆంధ్ర) : ఇంటి పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఏ శైలజ పిలుపు మేరకు స్పందించిన గౌడ సంఘం నాయకులు బోడుప్పల్ గౌడ సంక్షేమ సంఘం భవనానికి ఉన్న అస్థి పన్ను 87వెయ్యిల బకాయిలను కమిషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పన్నులు చెల్లించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.చెల్లించిన వారిలో మాజీ కార్పోరేటర్ కొత్త దుర్గమ్మ,పొన్నం రవి గౌడ్,కూరెళ్లి అనిల్ గౌడ్ లు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,



ఖమ్మం మార్చి 12 విజన్ ఆంధ్ర ప్రతినిధి : మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి శ్రీ అక్కమ్మ, రామలింగయ్య స్వామి వారిని తిరునాళ్ళ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఎడ్ల పందాల పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రారంభించారు.. మొదట స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్ల పందాల పోటీదారులు తగు జాగ్రత్తలు వహిస్తూ పోటీల్లో పాల్గొని విజేతలుగా గెలవాలని ఆకాంక్షించారు.. ప్రతి సంవత్సరం ఎద్దుల పోటీలను గ్రామంలో ఏర్పాటు చెయ్యడం అభినందనీయం అన్నారు..పల్లె వాతావరణం లో పోటీలు నిర్వహించడం వల్ల ఐక్యత పెరుగుతుందని వారు తెలిపారు..ఎడ్ల పందాల పోటీలో పాల్గొన్న రైతు బల్లేపల్లి కోటేశ్వరరావు సన్మానించి,మెమోటం అందజేశారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు..

## 23 నుంచి పలుగుమీది పోచమ్మ దేవస్థానం ఉత్సవాలు

నర్సాపూర్, మార్చి 12:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) నర్సాపూర్ నియోజకవర్గంలోని శేర్లన్ పల్లి శివారులో స్వయం భూగా వెలసిన శ్రీ పలుగుమీది పోచమ్మ దేవాలయం బ్రహ్మోత్సవాలను ఈ నెల 23 నుంచి ప్రారంభించనున్నట్లు చైర్మన్ మల్ల గౌడ్, ఈఓ దేవనాదం తెలిపారు. 23న శ్రీ ఎల్లమ్మ దేవి కళ్యాణం, 24 నాడు అగ్ని గుండాలు, 25 న బండ్లు, బోనాలు తిరుగుట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇట్టి జాతర కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేసి అమ్మవారి దీవెనలు పొందాలని సూచించారు.



# గూడ్స్ వాహనాలలో ప్రయాణికులను తరలించరాదు

గద్వాల మార్చి 12 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లాలో గత కొంతకాలం నుంచి అధిక ప్యాసింజర్ తో వాహనాలు నడుస్తున్నాయని కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి. దీంతో వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు ఎంవిఐ రాములు తెలిపారు. వ్యవసాయ కూలీలను కొన్ని గూడ్స్ వాహనాలు కెపాసిటీకి మించి నడుపుతున్నారని, ఈ మధ్యకాలంలో ప్రైవేటు వాహన యజమానులు డబ్బుల ఆశతో కూలీల ప్రాణాలతో చెలగాడ మారుతున్నారని తెలిపారు. కెపాసిటీకి మించి ప్యాసింజర్ ను తీసుకపోవడం వల్ల చాలా రకాల ప్రమాదాలు జరుగుతున్నాయని, స్థాయికి మించి ప్యాసింజర్లను తీసుకోరాదని అది చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ మధ్యకాలంలో అధిక సంఖ్యలో గూడ్స్ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని చాలా వాహనాలు ఫిట్నెస్ లేకుండా పర్మిషన్లు లేకుండా, ఏ ఇతర డాక్యుమెంట్స్ లేకుండా వాహనాలను నడుపుతున్నారని ఇది చట్ట విరుద్ధం అని అన్నారు. అందుకొరకు మేము స్పెషల్ డ్రైవ్ ను పెట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా



పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామని అధిక ప్యాసింజర్ తో వెళ్తున్న వాహనాలను సీజ్ చేయటానికి కూడా వెనకాడమని రవాణా శాఖ అధికారి టివి రావు ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం సుమారు 12 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాములు అన్నారు.

# గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి సిద్ధాంతాలు ప్రపంచ దేశాలకే అనుసరణీయం

మహబూబాబాద్, మార్చి.12 : గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి సిద్ధాంతాలు ప్రపంచ దేశాలకే అనుసరణీయ సత్యం, ధర్మం, అహింస, ప్రేమ అనే ఆయుధాలను ధరించినప్పుడే ప్రపంచం శాంతి మార్గంలో ప్రయాణిస్తుంది..... దండి మార్చి స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నెలరోజుల కార్యక్రమాలు ప్రారంభం, గాంధీ సిద్ధాంతాల కరపత్రాలు, బ్రోచర్లను ఆవిష్కరించి నెల రోజుల జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి మరియు గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్. గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్ విస్తృత కార్యాచరణ.... అహింసా సత్యమార్గాల వ్యాప్తికి కృషి ,యువతలో గాంధీతత్వం నింపడమే లక్ష్యం. బుధవారం కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దండి మార్చ్ స్మారక దినోత్సవాణ్ణి పురస్కరించుకొని నెలరోజుల జిల్లా వ్యాప్త కార్యక్రమాలను విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి సంబంధిత కరపత్రాలు బ్రోచర్లను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1930 సంవత్సరంలో గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి ఆశ్రమం నుండి మార్చి – 12 తారీకు నాడు మొదలై దండి వరకు 24 రోజుల పాటు జరిగిన ఉప్పు సత్యాగ్రహం మార్చ్ నే దండి మార్చ్ గా భారతదేశ చరిత్రలో స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టంగా పేర్కొంటారని తెలిపారు. గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలకు గొప్ప మేధావులు సైతం ఆకర్షితులైనారని, వారిలో మార్టిన్ లూథర్ కింగ్, ఐన్ స్టీన్, బరాక్ ఓ, దలైలామా వంటి ప్రముఖులు గాంధీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవకు పాటుపడ్డారని, నాటి భారత దేశ స్వాతంత్ర సంగ్రామం మొదలు నిన్న మొన్నటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు ప్రజలు అహింసాయుత సత్యమార్గాలలోనే విజయం సాధించారనేది నిత్య సత్యమని, నేటి ఆధునిక యాంత్రిక



జీవనంలో నిత్యం హింస ప్రవృత్తి, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు అనేకం చోటు చేసుకుంటాయని, ఉన్నత సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన భారతదేశం... ఆత్మహత్యలు, నిరక్షరాస్యత, అవినీతిలో ముందంజలో ఉండటం సిగ్గుచేటని, ఇటువంటి పరిస్థితులకు పరిష్కారం మార్గాలుగా మనం మళ్లీ మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ క్రమంలో భారతదేశం ఒక సంపూర్ణమైన ఎదుగుదలతో కూడిన వికాసంతో పరిణితి చెందిన మనస్తత్వం గల యువతీ యువకులుగా ఎదగడానికి, కౌమారదశలో సరైన మార్గ నిర్దేశం చేస్తూ విద్యార్థులను జాగృతం చేయాల్సిన సామాజిక బాధ్యతను గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ తీసుకుంటుందని డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఈ క్రమంలోనే గాంధీజీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విద్యార్థి లోకానికి విస్తృత ప్రచారం చేయడం కోసం దండి స్వరక దినోత్సవం రోజు నెల రోజుల జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లాలోని బుద్ధి జీవులు మేధావులు విద్యాసంస్థలు అధినేతలు సహకారం అందించి కార్యక్రమాన్ని ముందుకు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఏ.డి రాజేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జి. సి. డి. ఓ- విజయ కుమారి, ఏ.సీ.జీ.యి -మందుల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలకు హాజరై.... టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 12: కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ లోని విజయ దుర్గ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్ జన్మదిన వేడుకలను వారి మిత్రబృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసారు. అనంతరం జయంతి హాస్పిటల్ చైర్మన్ డా. శరత్ చంద్ర సౌజన్యంతో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, ఉన్నత పదువులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్



ముదిరాజ్, నరసింహ యాదవ్, మేకల మైకేల్, సంజీవరావు, అరుణ్ గౌడ్, గూడెపు నాగరాజు, కలికోట బాలరాజ్, శేఖర్ గజానంద్, శ్రవణ్, అంజి రెడ్డి, పవన్, జిబిన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, భారతమ్మ, రామేశ్వరి, స్వరూప గౌడ్, బండి సుధ, డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షల కిట్లు పంపిణీ

నర్సాపూర్, మార్చి 12:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారిని మిట్టపల్లి దీప స్వంత డబ్బులు వెచ్చించి వారి తల్లి లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్షల కిట్లు అందించడం జరిగింది. బుధవారంనాడు నర్సాపూర్ లోని జిల్లా పరిషత్ పాఠశాల లోని 64 మంది పదో తరగతి పిల్లలకు పరీక్షలకి కావాల్సిన (ఎగ్జామ్ పాడ్,పెన్స్,పెన్సిల్స్,ఎరేసర్, షార్పర్,స్కేల్,హాల్ టికెట్ కవర్ లు మరియు పౌచ్) అందించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ్యా నాయక్ తదితరులున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కందనూలు,(తెలకపల్లి) మార్చి 12 (విజన్ ఆంధ్ర) తెలకపల్లి మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు 60కి పైగావిద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు అనంతరం సమావేశంలో హెచ్ఎం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ శివప్రసాద్, ఉత్తమ బోధకులకు బహుమతులను అందజేశారు ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడలు మహిళల ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ మార్చ్ 11 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): మంగళవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహిళల ప్రత్యేక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచే గొప్ప సాధనంగా నిలుస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. విజయం సాధించినవారు విజయాన్ని మరింత ప్రేరణగా తీసుకుని ముందుకు సాగాలని, అలాగే ఇతర క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నారన్నారు. మహిళల క్రీడా ప్రోత్సాహానికి జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళ ఉద్యోగులు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో 24 గంటల్లో 19 ఆపరేషన్లు

### ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య

వేములవాడ, మార్చి 12 : రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ ప్రాంతీయ ఆస్పత్రిలో గత 24 గంటలల వివిధ రకాల 19 ఆపరేషన్లు జరిగాయి. ఇందులో 11 మంది గర్భిణీలు డెలివరీలు అయ్యారు. ఇందులో ఆరుగురు ఆపరేషన్లు, ఐదుగురు సాధారణ కాన్పులు జరగడం అయినది. ఇద్దరికీ గర్భసంచికి సంబంధించిన వ్యాధుల వల్ల గర్భసంచినీ తొలగించడం జరిగినది. ముగ్గురికి కంటి ఆపరేషన్లు, ఇంకో నలుగురికి జనరల్ సర్జరీలు చేయడం జరిగినది. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్టుల సేవలు అందుబాటులో ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాలను సద్వినియోగ పర్చుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఆసుపత్రిలో రేడియాలజీ విభాగంలో ఎక్రేలు, స్కానింగ్, ఈసీజీ చేస్తున్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు జరుగుతున్నాయి. చిన్నపిల్లల విభాగానికి సంబంధించిన ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నారు. గైనకాలజీ భాగంలో ముగ్గురు మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రొఫెసర్లు తమ సేవలను అందిస్తున్నారు. జనరల్ సర్జరీలో ఇద్దరు వైద్యులు ఆపరేషన్లు 24 గంటలు చేస్తున్నారు. ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్ 24 గంటలు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నారు. మోకాలి మార్పిడి ఆపరేషన్లు అవసరమైన వాళ్ళు డాక్టర్ అనిల్ ని సంప్రదించగలరు. జనరల్ ఫిజీషియన్ విభాగంలో ఇద్దరు డాక్టర్లు



తమ సేవలను 24 గంటలు అందిస్తున్నారు. కంటి విభాగంలో డాక్టర్ రత్నమాల తమ సేవలను అందించుచున్నారు. రేడియాలజీ విభాగంలో సీనియర్ వైద్యులు డాక్టర్ రవీందర్ అవసరమైన రోగులకి స్కానింగ్ చేయుచున్నారు. వేములవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎటువంటి మన ఆరోగ్యం గురైన వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్యను కలిసి వైద్య సేవలు ఉచితంగా పొందాలని తెలియజేస్తున్నాం. ఆస్పత్రిలో రోగులకి ఎటువంటి అసౌకర్యం కలిగిన సూపరిండెంట్నీ సంప్రదించి తమ సమస్యలు పరిష్కరించుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము డాక్టర్ పెంచలయ్య కోరారు.

# భోజన ప్రియులకు తిరుపతిలో సుందరం టిఫిన్ హౌస్ ప్రారంభం...

**సహజ సిద్ధమైన రుచికరమైన వంటకాలు....**

**సౌత్ ఇండియన్ వంటకాలను అందించాలన్నదే తమ లక్ష్యం..**

**తిరుపతిలో మూడు 3 స్టార్ హెటళ్ల లో సుందరం టిఫిన్ హౌస్ లభ్యం....**

తిరుపతి, మార్చి 12: రుచికరమైన సాంప్రదాయకమైన రుచికరమైన వంటలకు ప్రామాణికంగా నిలచిన సుందరం టిఫిన్స్ ఇప్పుడు ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి లో ప్రారంభించబడినది. దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు చెందిన రుచికరమైన ఆహారపు వంటలను అందించాలన్నదే సుందరం టిఫిన్ హౌస్ యొక్క లక్ష్యం. ఈ నేపథ్యంలో బుధవారం రామానుజ సర్కిల్ లో తిరుచానూరు రోడ్డులోని హెచ్.పీ పెట్రోల్ బంకు పక్కన ఆర్చిడియా గ్రూప్ ఆఫ్ హెూటల్స్ లో లాంఛనంగా ప్రారంభించారు. మొదట హార్కిడ్ హెూటల్స్ గ్రూప్ ఆఫ్ మేనేజింగ్పియస్. జయచంద్ర రాజు, పి. అనిత రాజు దంపతుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి సుందరం టిఫిన్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ 2004వ సంవత్సరంలో బెంగళూరు బనశంకరి లో క్యాటరింగ్ రంగంలో మొట్టమొదట అడుగుపెట్టి భోజన ప్రియులకు ఇంటిల్లిపాది రుచికరమైన నాణ్యమైన అల్పాహార వంటకాలను అందించి దక్షిణాది రాష్ట్రాల భోజన ప్రియుల మన్ననలను అందుకుంది. తమ అరుచుర్లను దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తమిళనాడు కేరళ ప్రాంతాల ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో సుందరం టిఫిన్ హౌస్ ను తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కర్ణాటక తమిళనాడు కేరళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యొక్క పాక సాంప్రదాయాలకు అనుగుణంగా న్యాచురల్ గా హెూమ్లీ ఫుడ్ ను ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. తరతరాల జ్ఞానం సహజసిద్ధమైన పదార్థాలు, రుచికరమైన వంటకాలు ప్రేమతో తయారు చేయబడ్డాయన్నారు.

తిరుపతిలో 3 స్టార్ హెూటల్స్ లలో ప్రారంభం:





తిరుపతి నగరంలో ఆర్చిడియా గ్రూప్ ఆఫ్ హెూటల్స్ మూడు 3 స్టార్ హెూటల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. దేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు అందుబాటులో సరసమైన ధరలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విశాలమైన గదులతో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరుపతిలోని తమ గ్రూపుకు చెందిన మూడు స్టార్ హెూటలలో సుందరం టిఫిన్స్ అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆర్గానిక్, ట్రెడిషనల్, హెల్తీ ఫుడ్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. పాండిచ్చేరి, బెంగుళూరులలో సుందరం టిఫిన్ శాఖలు ఎక్కువగా విస్తరించి ఉన్నాయని, ఎక్కువమంది ప్రజలు హెూమ్లీ ఫుడ్ ను అనుభవించగలరని

స గౌరవంగా తెలిపారు. ఇంటిలో అమ్మమ్మ, నాన్నమ్మ, నాని ప్రేమతో తయారు చేసిన హెూమ్లీ ట్రెడిషనల్ వంటకాలు సుందరం టిఫిన్స్ హౌస్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.

మైసూర్ కాఫీ తమ ప్రత్యేకత:

సుందరం టిఫిన్ హౌస్ లో మైసూర్ కాఫీ రుచి మనసుకు ఎంతో ఉత్తేజాన్ని, ఉల్లాసాన్ని ఇచ్చే విధంగా కాఫీ ప్రియులకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని సుందరం టిఫిన్ హౌస్ అవుట్ లెట్ లను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీ తిరుపతిలోని కేటి రోడ్డులో మరొక సుందరం టిఫిన్ హౌస్ అవుట్ లెట్ ను ప్రారంభించినట్టు చెప్పారు.

ఈనెల 15 వరకు 50% డిస్కౌంట్:

సుందరం టిఫిన్ హౌస్ లో వంటకాలు భోజనం ప్రియులకు ప్రజలకు 50% రాయితీతో ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున న్యాచురల్ హెూమ్లి వంటకాలను ఆస్వాదించాలనుకునే వారందరికీ ఒకసారి సుందరం టిఫిన్ హౌస్ సందర్శించి ఇక్కడ అందించే ప్రేమానురాగాలతో సంతోషాలతో తమ వంటకాలను రుచి చూడాలని వారు కోరారు. కావున తిరుపతి నగర ప్రజలతో పాటు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కిడ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత అసత్యాలు పలికించిన కాంగ్రెస్




## సీపీఐ కి ఎమ్మెల్సీ ని కేటాయించడం పట్ల హర్షం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి కాలేక్

నర్సాపూర్, మార్చి 11:(విజన్ ఆంధ్ర డివిజన్ ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సీపీఐ కి ఎమ్మెల్సీ కేటాయించడం పట్ల జిల్లా కార్యదర్శి కాలెక్ హర్షం వ్యక్తం చేశారు. పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐ నీ గుర్తించి సీటు కేటాయించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి కి పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా నల్గొండ జిల్లా కు చెందిన సీపీఐ కార్యదర్శికి గుర్తింపు లభించింది . దాంతో ఆయనను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి హర్షం తెలియజేశారు. సిపిఐ అధిష్టానం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు.

## గ్రామ శివారు వాగులో... పసికందు శవం కలకలం

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 11, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ గుర్తు తెలియని శిశువు శవం లభ్యమైన సంఘటన మంగళవారం గుడిహత్నూర్ మండలంలో కలకలం రేపింది. గ్రామస్తులు, తెలిపిన వివరాల ప్రకారం గురుజా గ్రామానికి శివారులోని వాగులో సోమవారం ఉదయం అటుగా వెళ్ళిన స్థానికులు పసికందు మగ శిశువు శవం గుర్తించారు. చామాచారం అందుకున్న ఇచ్చోడా సీఐ భీమేష్, స్థానిక ఎస్సై మహేందర్ ఘటన స్థలానికి చేరుకున్న శిశు శవాన్ని రిమ్స్ కు తరలించారు. దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త

నిజామాబాద్ మార్చ్ 12( విజన్ ఆంధ్ర )తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంపై నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అన్న అబ్దుల్ కలామ్ మాటలకు Congress ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మొద్దు నిద్రలో ఉంటు కలలు కనండి, కానీ మెలకువలో ఉండొద్దు అనేలా పాలన సాగుతోంది. అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత పచ్చి అబద్ధాలు ప్రస్థావించేలా చేయడం ఖండించదగిన చర్య. అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దనిపాల్ సూర్యనారాయణ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ మోసం, రైతులు, మహిళలు, యువత మోసపోయారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే మిగిలింది. రైతు భరోసా హామీ ఎక్కడ అని ప్రశ్నించారు. ఎకరానికి రూపాయలు15,000 హామీ ఇచ్చి, కేవలం రూపాయలు 12,000 చెప్పడం,ఇంకా వేల సంఖ్యలో రైతులు ఎదురుచూస్తున్నారు. రైతు కూలీలకు రూపాయలు 12,000 ఇచ్చామనే ప్రకటన. అయితే,నిజంగా ఎంత మందికి ఇచ్చారు అని ఆయన ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం మోసం: అని ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ఆరోపించారు. కోటీశ్వరులు చేస్తామన్నారు కానీ ఎవరికి రూపాయలు 2,500 అందించారు తెలపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఎంత మంది పెళ్లైన ఆడబిడ్డలకు బంగారం ఇచ్చారు. ఎలక్ట్రిక్ స్కూటీలు విద్యార్థినులకు ఇచ్చామంటే ఎంత మందికి నిజంగా అందాయి? తెలపాలని ఎమ్మెల్యే సూర్యనారాయణ డిమాండ్ చేశారు. నిరుద్యోగ



భృతి, ఉద్యోగ హామీలు, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్లు, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు తెలపాలని అదేవిధంగా,నిరుద్యోగ భృతి రూపాయలు 4,000 ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారు, తెలపాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో విద్యార్థులకు విద్యార్థులకు అన్యాయం జరిగిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంకా విడుదల కాలేదు, పేద విద్యార్థులు విద్యకు దూరం! ఇప్పటివరకు ఎన్ని కోట్లు విడుదల చేశారు. పారిశ్రామిక పెట్టుబడులు, అభివృద్ధి ఎక్కడ? తెలంగాణకు ఎన్ని పెట్టుబడులు తెచ్చారు తెలపాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంత మంది యువతకు ఉద్యోగాలు కల్పించారు. ఎమ్మెల్యే ఫండ్ ఇవ్వని ప్రభుత్వం, అభివృద్ధిని ఎలా చేస్తుంది అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కనీసం అభివృద్ధి చేయలేని కాంగ్రెస్, అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ చేత పచ్చి అబద్ధాలు పలికించడం దారుణం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## ఈ నెల 16న కడపలో మాజీ సైనికుల భారీ ర్యాలీ

కడప,మార్చి 12: (విజన్ ఆంధ్ర)మాజీ సైనికులు చేసిన సేవలను గుర్తించి,వారి సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మాజీ సైనికుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి యం.డి.రజాక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యక్ష సేవలు, సంక్షేమ పథకాలు, వితంతువుల గౌరవం, ఆర్థిక సహాయం, వైద్య, ఆరోగ్యసేవలు, పింఛన్, భూ సమస్యలు, విద్యా అవకాశాలు, వైకల్య పింఛన్, సీఎస్డీ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం, సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ సైనికుల ర్యాలీని నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

# విద్యాశాఖ డైరెక్టర్ హైదరాబాదులో డీఈఓ రమేష్ కుమార్ పై ఫిర్యాదు

**ఉపాధ్యాయ వృత్తికి భంగం కలిగిస్తున్న అవినీతి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయండి ,విద్యార్థి సంఘాలు**

**స్పౌజ్ ఉపాధ్యాయ బదిలీల్లో అక్రమాలకు పాలుపడ్డారని ,నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ పై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కొందరిపై విద్యాశాఖ డైరెక్టర్ హైదరాబాద్ కమిషనర్కు ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు**

**నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కొన్ని ఏళ్లుగా పాతుకుపోయిన ఒకరిద్దరు అవినీతి అధికారులను వెంటనే సస్పెండ్ చేయండి**

కొల్లాపూర్ మార్చి 11:(విజన్ ఆంధ్ర) డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కార్యాలయంలో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ పై నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కొందరి అవినీతి అధికారులపై ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు , ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల స్పౌజ్ బదిలీల లో అక్రమాలకు పాల్పడిన నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి(ఎఫ్ ఏ సి) రమేష్ కుమార్ ను డీఈవో కార్యాలయంలో ఆయనకు సహకరించిన ఒకరిద్దరు అధికారులను వెంటనే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.

ఈ విషయంలో డి ఇ ఓ, మరియు వెరిఫికేషన్ ఎంఈఓ బాధ్యతల్లో ఉన్న ఒక రెడ్డి కులానికి చెందిన అధికరి, మరొక జి హెచ్ ఎం రావు కులానికి చెందిన ప్రధానోపాధ్యాయుడు, మరొక కులానికి చెందిన వ్యక్తి జిల్లాలోనే వసూళ్ల రాజాగా పిలవబడే ఉపాధ్యాయుడి ద్వారా లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. వీళ్ళందరూ కొన్ని సంవత్సరాల నుండి నాగర్ కర్నూల్ జిల్లా డీ ఈ ఓ కార్యాలయం లో పతుకపోయి అనేక అవినీతి అక్రమాలకు కారకులు అవుతున్నందున వీళ్ళందరినీ సర్వీస్ నుండి డిస్మిస్ చేసి,క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీళ్ళందరూ బదిలీల విషయంలో కొందరు ఉపాధ్యాయులను అన్యాయంగా దూరప్రాంతాలకు బదిలీలు చేశారని, అందుకే మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యా శాఖలో అవినీతి అధికారులుగా కొనసాగుతున్న కొందరు జిల్లా విద్యాశాఖ అధికారులపై



విద్యాశాఖ డైరెక్టర్ హైదరాబాద్ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని, అందులో పొందుపరిచిన అంశాలు ఇవి 1)జి ఓ ఎం ఎస్ నేం.317 2.జిఓ.నేం.2 పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ తమరితో చేయుమనవి ఏమనగా .జి ఓ ఎం ఎస్ నేం.317

స్పౌజ్ గ్రౌండ్ లో నాగర్ కర్నూల్ జిల్లా నుండి ఇద్దరు ఎస్ జి టీ ఉపాధ్యాయునులతో జిల్లా విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై వారి స్పౌజ్ లు మహబూబ్ నగర్ జిల్లాలో పని చేయకున్నా?? వారిని మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేశారు. జి ఓ నేం.2 లోని క్రమ సంఖ్య 343 ఎన్.శ్వేత (1759878) ఎస్ జి టీ,ప్రాథమిక పాఠశాల గోరిట, తిమ్మాజీపేట్ మండలం,నాగర్ కర్నూల్ జిల్లా ఈమె భర్త %జీ%. రాము పౌర సరఫరాల శాఖ లో జోగులాంబ గద్వాల జిల్లాలో పని చేస్తారు. ఇదే పాఠశాలకు చెందిన మరో టీచర్ ఎస్.నందిని(2612214) ఎస్ జి టీ(జి ఓ నేం.2లోని క్రమ సంఖ్య.338) ఈమె భర్త శ్రీ అభిజిత్ ఎలక్ట్రిసన్ డిపార్ట్ మెంట్ లో నారాయణ పేట్ జిల్లాలో పనిచేస్తాడు. కానీ ఈ ఇద్దరి ఉపాధ్యాయులతో కుమ్మక్కైన అధికారులు వారిని నాగర్ కర్నూల్ జిల్లా నుండి మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేశారు. బదిలీ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలు పిర్యాదు చేసిన,పేపర్లలో వార్త వచ్చినా అందరినీ మేనేజి చేసుకొని అక్రమాలను దాచిపెట్టుకుంటున్నారు తప్ప వీళ్ళపై ఎలాంటి కఠిన చర్యలు లేవని, ఇలాంటి అధికారులు విద్యాశాఖలో ఉండడం వల్లన,విద్యా శాఖనే తప్పుదారి పట్టించిన నాగర్ కర్నూల్ జిల్లా స్పౌజ్ గ్రౌండ్ వెరిఫికేషన్ అధికారులైన భాస్కర్ రెడ్డి ఎం ఈ ఓ, రాజశేఖర్ రావు జి హెచ్ ఎం,వేంకటేశ్వర శెట్టి(మన ఊరు మన బడి కోర్డినేటర్)లను సస్పెండ్ చేసి జిల్లా శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరుగుతున్న అనేక అవినీతి ,అక్రమాలకు వీలే బాధ్యులు అని తక్షణమే వీళ్ళందరినీ డిస్మిస్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నుంచి స్పౌజ్ గ్రౌండ్ లో వెళ్లిన వారందర్నీ మరో సారి వెరిఫికేషన్ చేయాలని..ఇలాంటి వాళ్ళు ఎంత మంది ఉన్నారో తేల్చాలని విద్యాశాఖ డైరెక్టర్ హైదరాబాద్ కమిషనర్ని కోరారు.

ఈ ఇద్దరి ఉపాద్యాయులు మరియు వారి స్పౌజ్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి సర్వీస్ నుండి తొలగించాలని, బంజార గిరిజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు సంతోష్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వంశి కుమార్,గ్రాడ్యుయేషన్ అసోషియేషన్ అధ్యక్షులు శోభన్ బాబు, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్,కృష్ణ,నరేష్, శబజ్ తదితరులు డిమాండ్ చేశారు.

ఈ విషయంపై నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ వివరణ కోరగా

నేను ఇటీవలే నాగర్ కర్నూల్ జిల్లా కు డీఈవో గా బదిలీపై రావడం జరిగిందని, స్పౌజ్ ఉపాధ్యాయ బదిలీల్లో అక్రమాలు జరిగాయని తమ దృష్టికి రాలేదని, అలాంటి అక్రమాలు జరిగితే తప్పకుండా విచారణ చేసి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## పాడుతా తీయగా ఫైనలిస్ట్ చిరంజీవి రిషిల్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యామలాదేవి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన...పాడుతా తీయగా ఫైనలిస్ట్ చిరంజీవి రిషిల్ జన్మదిన వేడుక సందర్భంగా స్వస్థలమైన ఆదిలాబాద్ కు వచ్చిన సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవి రిషిల్ జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. భుక్తాపూర్ లో గల నానమ్మ కమ్మరి రాధా బాయి తెలుగు ఉపాధ్యాయురాలు(జెడ్పిహెచ్ఎస్ యాపల్ గూడ) ఇంట్లో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తాను రిషిల్ అభిమానని తెలిపారు. ఇంకా భవిష్యత్తులో తాను అనుకున్న స్థాయిలో గుర్తింపు పొందడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రిషిల్ ను సన్మానించి,బహుమతి అందజేశారు. చిన్నప్పటినుండే పాటలంటే ఇష్టమైన రిషిల్ పాడుతా తీయగా ప్రోగ్రాంలో ఫైనలిస్ట్ గా ఎంపికై అందరి దృష్టిని ఆకర్షించి,అభిమానులను సంపాదించుకున్నాడు. 13వ ఏట అడుగుపెట్టిన రిషిల్ హైదరాబాద్ లో ఆరవ తరగతి చదువుకుంటున్నాడు. కమ్మరి క్రిష్ణ చైతన్య,పవిత్ర దంపతుల ఏకైక కుమారుడు. బంధుమిత్రులు చిరంజీవి రిషిల్ ని బంగారు భవిష్యత్తు పొందాలని,మరెన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. వేడుకల్లో సులోచన,కృష్ణవేణి,శరత్,ఆశా, ఆకాంక్ష, కాలనీవాసులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మాజీ ఓబీసీ మో ర్చ రాష్ట్ర కార్యదర్శి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కు చెందిన మాజీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి గటిక క్రాంతి కుమార్.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీచర్స్ టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్య ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది.

# జిల్లా రవాణాశాఖ కార్యాలయంపై ఏసీబీ దాడులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 12:( విజన్ ఆంధ్ర) జిల్లా రవాణా శాఖ కార్యాలయం పై బుధవారం ఏసిబి అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు .ఉదయం 11.30 గంటల సమయంలో జిల్లా రవాణా కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సోదాలలో రవాణా కార్యాలయంలో ఏజెంట్ ఎండీ ఖలీల్ వద్ద రూ. 27,000/- అకౌంట్ లేని మొత్తాన్ని కనుగొని, ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అకౌంటెడ్ మొత్తం కాకుండా, అతని వద్ద (14) మోటార్ సైకిళ్ల అసలు ఆర్ సి లు, (3) ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉన్నాయి, అవి ధృవీకరించబడ్డయని ఏసీబీ డిఎస్ శేఖర్ గౌడ్ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఫైళ్ళ పరిశీలనల సమయంలో చాలా దరఖాస్తులు ఉన్నాయని, కొన్ని కోడ్‌లను కలిగి ఉన్నాయని అవి ధృవీకరించబడుతున్నాయని తెలిపారు. కార్యాలయంలో అనేక అవకతవకలను గుర్తించామని, ఏజెంట్లను కార్యాలయానికి అనుమతించడంతో అవసరమైన చర్యలు తీసుకున్నందుకు తప్పు చేసిన అధికారులపై ప్రభుత్వానికి నివేదిక పంపబడుతుందన్నారు.

ఏమైనా పిర్యాదు లు ఉంటే




ఫోన్ నంబర్ 1064 (టోల్ ఫ్రీ నంబర్ )కు కాల్ చేయలాని కోరారు. ఏదైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ. టోల్ ఫ్రీ నంబర్, అంటే 1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఏసీబీ తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్సాప్ (9440446106), ఫేస్బుక్ (తెలంగాణ %ూజదీ%), ఎక్స్/గతంలో ట్విట్టర్ (ఏతెలంగాణాఎసీబీ) ద్వారా కూడా సంప్రదించవచ్చన్నారు. ఫిర్యాదుదారు/బాధితుడు పేరు వివరాలు రహస్యంగా ఉంచబడతాయన్నారు.

## అక్రమ అరెస్టులు చేస్తే ఫారెస్ట్ అధికారులపై తిరుగుబాటు తప్పదులిగోడం గణేష్-తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో గల స్థానిక కొమురం భీం కాలనీ లో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీన గోడం గణేష్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల పై తీవ్రస్థాయిలో ధ్వమెత్తి హెచ్చరించిన రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని రింగారిట్ గ్రామంలో గత వారం రోజుల కిందట అదే గ్రామానికి చెందిన గ్రామ పటేల్ కోవ జంగు, కోవ రాము లను చెట్లు నరికారు అనే నేపంతో అక్రమంగా అరెస్ట్ చేసిన అమాయక ఆదివాసిలను అటవీశాఖ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశరత్తుగా వెంటనే విడుదల చేయాలి వారిపై పెట్టిన ఆక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి అటవీ శాఖ అధికారుల ఆగడాలు మిన్నంటిపోతున్నాయని, అమాయక ఆదివాసులను టార్గెట్ చేసి, టైగర్ జోన్ ఓపెన్ క్యాస్టల పేరిట ఆదివాసి గ్రామాలను తరలించే కుట్ర చేస్తున్నారని అన్నారు, ఇటువంటి చర్యలకు పోతే అదివాసులు ఊరుకోరని అడవి నే నమ్ముకొని బతికే వాళ్ళు అడవి నాశనం చేసే పని ఎప్పుడు కూడా చేయరని కానీ కోవ రాము, కోవ జంగు అనే కోలం ఆదివాసుల ముమ్మాటికీ అక్రమ అరెస్టు అని అన్నారు, నిన్నటి రోజున తుడుందెబ్బ నాయకులు వెళ్లి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సందర్శించగా అక్కడ ఎటువంటి అడవిని చెట్లను నరికేసిన ఆనవాళ్లు కూడా లేవని కేవలం మేకల గొర్రెల కాపరులు కొట్టిన పొదల్లు ఉన్నాయని దానికి బిట్ మరియు సేక్షన్



అధికారులు %ణఖీ% దగ్గర వెళ్ళి మాట్లాడి పంపుతామని మాయ మాటలు చెప్పి తీసుకెళ్ళి వారిని అన్యాయంగా అరెస్టు చేసుకొని జైలు కి పంపడం ఇది హేయమైన చర్యగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు, వారిని వెంటనే విడుదల చేయకుంటే మాత్రం అతి త్వరలోనే జిల్లా అటవీ శాఖ కార్యాలయాన్ని ఆదివాసి ప్రజలతో ముట్టడి చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సోయం లలిత అదిలాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షురాలు పుష్నక్ నాగరావ్ గెడం గణేష్ గేడం అనంద రావు,వెట్టి పార్వతి బాయ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా... ఉద్యోగ నియామక పత్రాల అందజేత

...మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్, మార్చి 12 (విజన్ ఆంధ్ర) :రవీంద్రభారతిలో ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు..

ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందుకుంటున్న అందరికీ అభినందనలు ఇది మీకు కేవలం ఉద్యోగం మాత్రమే కాదు ఇది ఒక భావోద్వేగం తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైంది. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో చిత్తశుద్ధి చూపలేదు , ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో మీ కృషి, పట్టుదల ఉంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మీ జీవితంలో పన్నెండేళ్ళు వృథా అయింది .అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55163 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు.

తెలంగాణ ఉద్యమానికి పునాదిగా మారిన నిరుద్యోగుల సమస్యకు మేం శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి మాకుంది

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది. దేశ ఆర్థిక భవిష్యత్ విద్యాశాఖతో ముడిపడి ఉందని,అలాంటి శాఖలో మీరు ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం గొప్పవిషయం అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను



పరిష్కరించి విద్యాశాఖను ప్రక్షాళన చేశాం, విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు.

ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరం..

అందుకే విద్య ప్రమాణాలు పెంచేందుకు మీరంతా ఒక భావోద్వేగంతో ఉద్యోగ బాధ్యత నిర్వర్తించాలి. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలి ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది,ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయండి. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. అది వారి భవిష్యత్ కు పెట్టుబడి,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మూలాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను నిర్మించబోతున్నాం, ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ. 11000 కోట్లు కేటాయించాం . విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.

ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది. పారాలింపిక్స్ లో రాణించిన దీప్తి జీవాంజీకి ఇంటి స్థలంతో పాటు ఉద్యోగం ఇచ్చాం, కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారు. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారు . స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని,

కెసీఆర్ మాకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే

ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కెసిఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. కెసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్ లా అబద్ధాలు మాట్లాడుతున్నారు. అబద్ధాల ప్రాతిపదికన నేను రాష్ట్రాన్ని నడపను.. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా, తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. విద్యాశాఖలో 1532 మందికి సిఎం ఉద్యోగ నియామక పత్రాలు, 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు అందజేసిశారు.

# సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

**జైనథ్ సర్కిల్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

**పిప్పర్ వాడ,పెన్ గంగా, బోరజ్ చెక్పోస్టులను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహణ.**

**జైనథ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

...మొదటి పేజీ తరువాయి...

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాకు నూతనంగా బదిలీ పై విచ్చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్ తనదైన శైలిలో జిల్లాలో ఆకస్మిక పర్యటనలతో పోలీసు యంత్రాంగం చేస్తున్న విధులను పరిశీలించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బుధ వారం జైనథ్ పోలీస్ స్టేషన్ను, అదేవిధంగా సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. సిబ్బంది చేస్తున్న విధులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వివిధ కేసుల్లో లభ్యమైన వాహనాల పై సిబ్బందిని అడిగి ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దుతో ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలు, నమోదయితున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్టేషన్ ఆవరణలో ఒక మొక్క నటడం జరిగింది. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. రిసెప్షన్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ రికార్డులు, స్టేషన్ రికార్డులను, లాకప్, రైటర్, సాంకేతిక నిపుణుల కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో మరియు ఆఫ్లైన్లో నమోదు చేస్తూ బాధితులకు సత్వర పరిష్కారాన్ని అందజేయాలని తెలిపారు. సరిహద్దు మహారాష్ట్రతో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పూర్తిగా రూపుమాపే దిశగా నిరంతరం సక్రమంగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి స్థల పురాణాన్ని తెలుసుకున్నారు. ఆలయాన్ని కలియతిరిగి పరిశీలించి దైవ దర్శనం చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఆలయ అధికారులు జిల్లా ఎస్పీని సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని అందించి గౌరవించారు. తదుపరి జైనథ్ పోలీస్ స్టేషన్లో వచ్చే పిప్పర్ వాడ టోల్ ప్లాజా ను, పెన్గంగా వద్ద సరిహద్దును, బోరజ్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సీఐ డీ సాయినాథ్, ఎస్సై వి పురుషోత్తం, పి ఎస్ ఐ మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జైనథ్ మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్ తనిఖీ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు.మండల కేంద్రంలో గల సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ అనంతరం
సరిహద్దు నందు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచన.
అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశం
పిప్పర్ వాడ, పెన్గంగా, బోరజ్ చెక్ పోస్ట్ లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

# కుటుంబాలను కబళిస్తున్న బెట్టింగ్ భూతం'

కుటుంబాలను కబళిస్తున్న బెట్టింగ్ భూతం'
- సరదాగా మొదలై వ్యసనంగా మారి సర్వసం కొల్పోయేలా చేస్తున్న బెట్టింగ్ మహమ్మారి'
- గెలుస్తామనే పంతం, అప్పులతో అంతం
- ఆన్ లైన్ బెట్టింగ్ మాయలో జీవితాలు ఆగం'
- బెట్టింగ్ లకు బానిసలుగా మారి అప్పులపాలు అయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న చాలా మంది యువత
- కుటుంబాలను రోడ్డున పడేస్తున్న బెట్టింగ్ మాఫియా

బెట్టింగ్ అనేది ఆన్ లైన్ అయినా, ఆఫ్ లైన్ అయినా జీవితాలు ఆగం కావడం కాయం, ఒక ఆటపై, పరిస్థితిపై డబ్బు ని పెట్టి ఎక్కువ డబ్బు రావాలని ఆశించడం, అది క్రికెట్, ఫుట్బాల్, క్యాసినో, ఆన్ లైన్ రమ్మీ, ఆన్ లైన్ గేమింగ్, ఎన్నికలు , కోడి పందాలు అని చాలా రకాలకు విస్తరించి వుంది.. బెట్టింగ్ ఊబిలో ఎక్కువగా మధ్య తరగతి ప్రజలు, యువకులు చిక్కుకుంటున్నారు, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశ, కుటుంబ ఆర్థిక పరిస్థితులు వీరిని బెట్టింగ్ కు బనిసలుగా మారుస్తున్నాయి . వీరితో పాటు బాగా చదువుకున్న వారు సమాజంలో ఉన్నత స్థితిలో వున్న వారు కూడా ఈ బెట్టింగ్ కు బలియైన వారి జాబితాలో వున్నారు..

ప్రతీ రోజు ఎక్కడో ఒక దగ్గర ఆన్ లైన్ బెట్టింగులు వల్ల అప్పులపాలు అయి ఆత్మహత్యలు చేసుకోవడం వింటూనే వున్నా, బెట్టింగు వ్యసనం వల్ల డబ్బుల కోసం లోన్ యాప్స్ లో అప్పులు అధిక వడ్డీలకు తీసుకొని అవి చెల్లించలేక మానసిక ఒత్తిడికి లోనై చాలా మంది యువత విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారు.. ఇది సమాజానికి ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు.

- బెట్టింగ్ వ్యసనంగా మారడానికి ముఖ్య కారణాలు:

-తక్కువ పెట్టుబడితో అధిక లాభాల ఆశ:

ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ వినియోగ దారులను ఆకర్షించేందుకు తక్కువ పెట్టుబడి పెట్టుకునే అవకాశం కల్పిస్తాయి, మొదట కొంత డబ్బు గెలిచిన తరువాత మరింత పెట్టుబడి పెట్టేందుకు ప్రేరేపిస్తాయి, చివరికి మొత్తం డబ్బు కోల్పోయే స్థితికి తీసుకువస్తాయి ఇది బెట్టింగ్ మాఫీయాలకి వెన్నతో పెట్టిన విద్య మొదట ఆశ చూపి చివరికి ఆగం చేస్తాయి..
క్షణిక ఆనందాన్ని ఇచ్చి దీర్ఘకాల నష్టాలను మిగిలిస్తాయి..

- కుటుంబ ఆర్థిక ఇబ్బందులు:

మధ్య తరగతి ప్రజలు డబ్బు కోసం ప్రతిరోజు చాలా పోరాడాల్సి వస్తుంది వారి జీవితాల్లో డబ్బే అన్నిటినీ నిర్ణయించే వస్తువు, ఇదే బెట్టింగ్ కు బానిసలుగా చాలా మందిని మారుస్తుంది, తక్కువ కాలంలో, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే అత్యాశ, అలాగే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందే ఆశ చాలా మందిని బెట్టింగ్ వైపు మల్లెలా చేస్తోంది.

- స్నేహితుల ఒత్తిడి, సోషల్ మీడియా ప్రభావం:

సాంకేతికత పెరిగే కొద్దీ అందరికి ఇంటర్ నెట్ అందుబాటులోకి వచ్చింది,



పూట గడవని ఇల్లులు వుంటాయేమో గానీ ప్రస్తుతం సెల్ ఫోన్, ఇంటర్ నెట్ లేని ఇల్లులు మాత్రం లేవు అనేలా వుంది ప్రస్తుత సమాజంలో, అది మంచికి వాడితే పర్లేదు కానీ చెడుకు వాడితేనే ఇబ్బంది,
వివిధ సోషల్ మీడియా వేదికల ద్వార (ఇన్స్టాగ్రామ్,ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి మరెన్నో..) చాలా మంది బాధ్యత లేని ఇన్ఫ్లుఎన్సర్స్ , సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయడం , వారిని గుడ్డిగా ఆరాధించే, అనుసరించే సామాన్య జనం వాటికి బానిసలుగా మారడం ప్రస్తుతం సమాజంలో ఒక పరిపాటిగా మారింది..
నేను బెట్టింగ్ ఆడి ఇంత గెలిచాను అంత గెలిచాను అని ఫేక్ వీడియోల ద్వారా పబ్లిసిటీ చేసుకోవడం ..
తెలిసిన స్నేహితులు కుడా నమ్మి ఒత్తిడి తేవడం వంటివి బెట్టింగ్ ను చాలా మందికి వ్యసనం లా మారేలా చేస్తున్నాయి

- ఆన్లైన్ యాప్స్ ప్రభావం %d% ధన సంపాదన వ్యామోహం:

భారత దేశంలో బెట్టింగ్ యాప్స్ కి పర్మిషన్స్ లేకున్నా ఇల్లిగల్ అని తెలిసినా కూడా వ్యవస్థలో వున్న లోపాలు, మానిటరింగ్ సరిగా లేకపోవడం వల్ల వివిధ మార్గాల ద్వారా బెట్టింగ్ మాఫియా వాటినీ జనాలకు చేరువచేస్తోంది, అలాగే త్వరతగతిన డబ్బు సంపాదించాలనే ఆశ కూడా బెట్టింగ్ కు బానిసగా మారుస్తుంది..

బెట్టింగ్ పర్యవసానాలు, దుష్పరిణామాలు :
-వ్యక్తిగత జీవితాలు నష్టపోవడం
-ఆర్థిక సంక్షోభం, అప్పుల పాలు అవ్వడం
-కుటుంబ కలహాలు, కుటుంబాలు విచ్చినం కావడం
- నేర ప్రవృత్తి పెరగడం
-శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు రావడం..
ఇలా వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను సర్వనాశనం చేసి సమాజపై చెడు ప్రభావాన్ని చూపిస్తుంది..

నియంత్రణ చర్యలు :

ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ పై ప్రభుత్వాలు శాశ్వత నిషేధం విధించాలి,



బెట్టింగ్ మాఫియా పై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
-యువతతో, ప్రజలలో బెట్టింగ్ ల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం, నష్టపోయిన వారి జీవితాలను ఉ దహరించడం వంటివి చేయాలి.

కుటుంబ సభ్యులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి అదే పనిగా మొబైల్ వాడడం, సోషల్ మీడియాలో గంటల తరబడి ఉ ండడం వంటివి గమనించగానే వారిని హెచ్చరించడం , మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వంటివి చేయాలి.

ఎవరైనా బెట్టింగ్లో నష్టపోయిన వారు వున్నా వారికి మద్దతుగా నిలిచి వారిని దాని నుండి బయట పడేలా కౌన్సిలింగ్ లాంటివి ఇప్పించాలి అలా చేస్తే వారిలో ఆత్మహత్యా ఆలోచనలు తగ్గుతాయి ..

జీవితం విలువను తెలియజేయడం చాలా ముఖ్యం

బెట్టింగ్ అనేది ఒకసారి మొదలు అయితే అది జీవితాలను చిదిమేసే దాకా వదలదు, అది వ్యసనంగా మారకముందే గుర్తించి నిరోధించాల్సిన అవసరం ఎంతైనా వుంది ఇందులో ప్రభుత్వాలు, కుంటుంబాల పాత్ర ఎంతో ముఖ్యం.. బెట్టింగ్ మిగిల్చే నష్టం తరతరాలను చిదిమేస్తుంది , చైతన్యంతో ప్రయత్నించక పోతే సమాజం అనేక విధాలుగా నష్ట పోతుంది..
బెట్టింగ్ అనేది ఒక అనిశ్చితమైన ఆట వ్యసనంగా మారి జీవితాలను,కుటుంబాలను బలి చేస్తోంది..

కష్టపడకుండా వచ్చేది ఏది కష్టపెట్టకుండా మాత్రం పోదు అనే వాస్తవాన్ని విస్మరించకు

సక్రమ మార్గంలో, కష్టపడి, నిజాయతీగా సంపాదించేదే నీకు మనశ్శాంతిని, మానసిక ప్రశాంతను, సమాజంలో గౌరవాన్ని, కుటుంబంలో విలువను ఇస్తుందని మరువకు



జి. అజయ్ కుమార్
కాలమిస్ట్ ...

# అదిలాబాద్ రూరల్ అడ్డగుట్టా పంప్ హౌస్,

## తాంసి మండలం లోని 33/11కేవి సబ్ స్టేషన్, హాస్నాపూర్ లోని జొన్న పంటను పరిశీలించిన- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం లో కలెక్టర్ రాజర్షి షా సి.ఈ. కన్స్ట్రక్షన్ జె.ఆర్. చవాన్ , డి.ఈ. హరికృష్ణ తో మండలంలో గల 33/11 %ఖు% సబ్స్టేషన్ ను పరిశీలించారు.

సబ్ స్టేషన్ పైన విద్యుత్ భారం, విద్యుత్ సరఫరాలో నాణ్యత , విద్యుత్ అంతరాయల గురించి అడిగి తెలుసుకున్నారు.

అలానే రాబోయే రోజుల్లో గృహ , వ్యవసాయ కనెక్షన్ల కు నాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారు.

రైతులు సాగు చేస్తున్న జొన్న పంటను కలెక్టర్ బుధవారం పరిశీలించి, పంటలకు సాగు నీరు అందక ఎండిపోతున్న తీరును , సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సాగు నీటి ఎద్దడి కారణంగా పంటల స్థితిగతులను రైతుల అభిప్రాయాలను, కారణాలను తెలుసుకొనుటకు తాంసీ మండలంలో క్షేత్ర సందర్శన నిమిత్తం నేపథ్యం లో

హస్నపూర్ గ్రామానికి చెందిన దర్శనాల రవి కిరణ్ తండ్రి మల్లేష్ సాగు చేస్తున్న సుమారు 5 ఎకరాల లోని జొన్న, అర ఎకరంలో కూరగాయల పంటలను పరిశీలించడం జరిగింది. బోరు బావి ద్వారా సాగు చేస్తున్న ఈ జొన్న పంటలో నీటి ఎద్దడి కారణంగా పంట కొంత బాగం ఎండి పోతున్నట్లు రైతు కలెక్టర్ వివరించడం జరిగింది. నీటి ఎద్దడితో పాటు కరెంటు కోతల కారణంగా జొన్న పంట అంతటికి సరిపైన సమయంలో సాగు నీరు అందజేయలేక పోతున్నట్లు రైతు తెలిపాడు. కనీసం కొంత పంటనైనా రక్షించుకొనుట కై కౌలుకు చేస్తున్న సుమారు 2 ఎకరాల లోని జొన్న పంటను వదిలేసి, మిగతా సుమారు 3 ఎకరాలలో తన సొంత పొలంలో గల జొన్న పంటకు నీరు అందజేసి కాపాడుకుంటానని రైతు తెలపటం జరిగింది. బోరు బావుల్లో నీటి ఎద్దడిని గుర్తించిన రైతుల క్షేత్రాలలో గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా రీచార్జ్ స్ట్రక్చర్ ని ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

అదే విధంగా కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందజేయవలిసిందిగా ఏ ఈ ని కలెక్టర్ ఆదేశించారు.

అంతే కాకుండా, చుట్టు పక్కల గల రైతులతో కూడా సాగు నీటి ఎద్దడి గురించి అడిగి తెలుసుకోవటం జరిగింది.

కలెక్టర్ వెంట ఎస్. ఈ. ఈ . చౌహాన్, ఇరిగేషన్ , మిషన్ భగీరథ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, తహసిల్దార్ , ఎంపిడిఒ ,ఏ.ఈ.ఓ, రైతులకు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు కళ్ళజోడు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ రూరల్ బంగారిగూడ ఆదర్శ పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ బి ఎస్ కే ద్వారా ప్రతీ స్కూల్, హాస్టల్ విద్యార్థులకు గతవారం నుండి నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలలో భాగంగా జిల్లాలో 1780 మంది నీ గుర్తించడం జరిగిందనీ, బంగారిగూడ మోడల్ పాఠశాలలో 18 మందికి దృష్టి లోపం ఉందని గుర్తించి కళ్లద్దాలు అందజేయడం జరిగిందనీ అన్నారు. కంటి సమస్యలు రాకుండా ప్రతీ ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలని, ఆర్ బి ఎస్ కే ద్వారా కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతీ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ORS ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్, ఆర్ బి ఎస్ కే శ్రీనివాస్, డాక్టర్ సర్వరాజ్, నరేందర్, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ని కలిసిన మాజీ డిసిసి సాజిద్ ఖాన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) అదిలాబాద్ జిల్లా కు కొత్తగా వచ్చిన ఎస్పీ అఖిల్ మహాజన్ ను పూల బోకే ఇచ్చి శాల్వ కప్పి సన్మానం,చేశారు రమజాన్ మాసం లో డేట్స్ ఇచ్చినారు..అలాగే డీఎస్పీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కల్సిన మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్

అక్తర్ సాహబ్,మునిర్ సాహబ్,జిల్లా సేవ దాల్ మోతి రామ్, రసూల్ సాహబ్ , ముర్తుజ సహబ్, వసీం సహబ్ గౌస్ సహబ్ ,సబీర్ సహబ్, ఖాయుమ్ పాల్గొన్నారు

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నూతనకమిటి ఎన్నిక ..



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 12,(విజన్ ఆంధ్ర): ఐద్వా నారాయణపేట జిల్లా నూతన కమిటీని ఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా సదస్సులో మహిళా సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ సమక్షంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా జి రాజేశ్వరి,సమ్రీన్ లతో పాటు 17మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కందికొండ గీత మాట్లాడుతూ. దేశంలో మహిళలపై రోజు రోజుకు దాడులు అత్యాచారాలు,హత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలో కి వచ్చాక మహిళలకు రక్షణ కరువువైందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమౌతున్నాయని విమర్శించారు.అనంతరం ఐద్వా జిల్లా కమిటి అధ్యక్షులుగా జి రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా సమ్రీన్, జిల్లా కమిటి సభ్యులుగా కవిత,రాధమ్మ,బాలమణి, అనుసూయ,ఆశమ్మ,లలిత,కృష్ణవేణి,అశలత,రూప, లక్ష్మమ్మ,కవిత,అనుసూయ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సామాజిక సేవలో పోలీసుల పాత్ర అభినందనీయం..

## మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్

జైనూర్ , మార్చి 12, (విజన్ ఆంధ్ర) శాంతి భద్రతల పరిరక్షణలో రాత్రింబవళ్ళు ఎల్లప్పుడూ ముందు ఉండే పోలీసులు.. పేద ప్రజల కోసం అనునిత్యం పరితపిస్తూ తమ వంతుగా గ్రామీణ ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని లిజైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ లి అన్నారు. పోలీసులు మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా జైనూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ సౌజన్యంతో పోలీస్ స్టేషన్ ఎదుట క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రావ్ , మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఆదివాసీ గ్రామాల్లో పోలీసులు మీ కోసం పేరిట అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజలకు మేమున్నామంటూ ముందుకు రావడం శుభపరిణామమని కొనియాడారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ప్రతిమ హాస్పిటల్ వారితో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.

ఉచిత వైద్య శిబిరం సేవలను ప్రజలు సద్వినియోగం చేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ తో కలిసి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన సంచార వైద్య వాహనం లోని స్కానింగ్ యంత్రాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొడప హన్ను పటేల్ , సీఐ రమేష్ , సిర్పూర్ యు, లింగాపూర్ ఎస్ఐ లు రామకృష్ణ , గంగన్న , ప్రతిమ హాస్పిటల్ ఫౌండేషన్ ప్రతినిధి కౌశిక్ , వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ , నాయకులు మెస్రం అంబాజి , ఆత్రం భీంరావ్ , మాజీ జడ్పీటీసీ కొడప విశ్వంబర్ రావు , నరేందర్ , ఆసిఫ్ ,తదితరులు ఉన్నారు.



# కాశీ రెడ్డి నాయన ఆశ్రమ కట్టడాల కూల్చివేత దురదృష్టం

**ముఖ్య మంత్రి గారూ!అన్న దాన సత్రాలను కూల్చడమేనా సంపద సృష్టి అంటే?**

**పవన్ కళ్యాణ్ గారూ!ఆశ్రమాలను కూల్చడమేనా సనాతన ధర్మం అంటే?**

**బిజెపి నాయకులారా! కాసినాయన ఆశ్రమ కట్టడాలను కూల్చడ మేనా హిందూ ధర్మ పరిరక్షణ అంటే?**

**మాజీ రాజ్యసభ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

కడప, మార్చి 12 విజన్ ఆంధ్ర)అన్న దాన సత్రాలను,ఆశ్రమాలను కూల్చాడమేనా సంపద సృష్టి,సనాతన ధర్మమా అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును,పవన్ కళ్యాణ్ ను,బిజెపి నాయకులను సూటిగా ప్రశ్నించారు.

బుధవారం వేంపల్లి లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లా,బద్వేలు నియోజక వర్గం, కాశినాయన మండలం,జ్యోతి క్షేత్రం లో వున్న కాశిరెడ్డి నాయన గుడికి సంబంధించిన విశ్రాంతి గదులను,స్నానపు గదులను, గోశాలను,క్షౌర శాలను ఇటీవల అటవీ,పోలీస్,,రెవిన్యూ శాఖల అధికారులు కూల్చివేయడం అత్యంత దురదృష్టకరం అని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.

కాశిరెడ్డి నాయన అవధూత,గొప్ప ఆధ్యాత్మిక గురువు.షిర్డీ సాయి బాబాకు,వీర బ్రహ్మం గారికి వున్నట్లే కాశీ రెడ్డి నాయనకు కోట్లాదిమంది తెలుగు రాష్ట్రాలలో భక్తులున్నారు.1995 డిసెంబర్ 6 న 104 సంవత్సరాల వయసులో జ్యోతిక్షేత్రం లో ఆయన నిర్యాణం చెందారు. భక్తులు అక్కడ ఆయనకు సమాధి, గుడి కట్టించి అన్నదాన,సత్రం,గోసాల ,మిగతా కట్టడాలు నిర్మించారు.నిత్యం వేలాది మంది అన్నార్థులకు అన్నదానం జరుగుతుంది.

1999లో నరసాపురం కేంద్రంగా కాశి నాయన మండలం ఏర్పాటయింది.

ప్రభుత్వ నిధులతో రోడ్డు,విద్యుత్ సరఫరా,త్రాగునీటి సరఫరా, టెలిఫోన్ టవర్ ఏర్పాటు చేయడమైనది.

అటవీ శాఖ అనుమతులు లేవని కట్టడాలను కూల్చివేయడం అత్యంత దారుణమని అమానుషం. అన్నారు,అనుమతులు లేకుంటే అనుమతులు తేప్పించాలి.అంతేగానీ కూల్చివేయడమా?ఇదెక్కడి చోద్యం అని ఆయన అన్నారు

ఆయన డిమాండ్లు..

1.కట్టడాల కూల్చివేత ఆపు చెయ్యాలి, 2.అటవీ అనుమతులు తేప్పించాలి.,3.కూల్చివేసిన కట్టడాలను పునరుద్ధరించాలి.

4.కాశి నాయన గుడిని అభివృద్ధి చేయాలి. అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి విషయంలో బిజెపి బీఆర్ఎస్ విఫలం

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఉనికి కాపాడుకోవడానికి మీడియా ముందు పాకలాడుతున్న బిజెపి బిఆర్ఎస్ నేతలు**

**పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజా సమస్యలపై కేంద్రం నిలదీయని జోగు రామన్న**

**బీజేపీ ఎల్పీ ఉపనేతగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే పాయలశంకర్ విఫలం**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర పరిధిలోని అంశాలు 10 సంవత్సరాలు అడగలేని వీరిద్దరూ ప్రస్తుతం రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ మభ్యపెడుతున్నారని ఘాటుగా విమర్శించారు.

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి విషయంలో బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఆదిలాబాద్ ప్రజలకు కనీస అభివృద్ధి కూడా చేయలేకపోయారు. బిజెపి ఎంపీ ఏం చేశారు? రెండు సార్లు ఎంపీగా గెలిచినప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం తరలింపును ఆపేంత శక్తి లేకపోవడం వాళ్ల వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోంది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి భూమి సిద్ధం చేసినా, సీసీఐ ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్మడానికికేంద్రం ఆదేశాలిచ్చిన స్థానిక బిజెపి నేతలు పట్టించుకోవడం లేదు. రైల్వే ప్రాజెక్ట్‌కు నిధులు మంజూరు చేయించడంలో బిజెపి ఎంపీ ఏమాత్రం చొరవ చూపించలేదు.

బిజెపి ఎమ్మెల్యేలు ఎన్నికల్లో ఓటు అడిగే సమయంలో అభివృద్ధి మాటలు చెబుతారు, గెలిచాక ప్రజలకు కనిపించరు. రోడ్లు, విద్య, వైద్యాన్ని మెరుగుపరిచే దిశగా ఒక్క అడుగు కూడా వేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టే విషయంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇక బిఆర్ఎస్ నేతల విషయానికొస్తే, రాష్ట్రంలో అధికారంలో ఉన్నపుడు గిరిజన విశ్వవిద్యాలయాన్ని ములుగుకు తరలించిన తీరు వారి నిర్లక్ష్యాన్ని చూపుతోంది. కేసీఆర్ హయాంలో ఆదిలాబాద్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. నిధులు మంజూరు చేయించడంలో, ప్రాజెక్టుల నిర్మాణంలో బిఆర్ఎస్ నేతలు పూర్తిగా చేతులెత్తేశారు. మాటలు కాదు– చేతలు కావాలి!ఆదిలాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో కొనసాగుతుంది.ప్రజలకు గౌరవం కలిగించేది – కాంగ్రెస్ ప్రభుత్వమే అని... కార్యక్రమంలో మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు వేముల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# భవనం పై నుండి పడి మేస్త్రి మృతి

పేట్ బషీరాబాద్, మార్చ్ 12 (విజన్ ఆంధ్ర)బీ నిర్మాణ పనులు చేస్తూ భవనం పై నుండి పడి మేస్త్రి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి అమృత ప్రాజెక్ట్ లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం 91 ఆజాద్ చౌక్, బలోడా బజార్, సిరి యాద్ జిల్లా, చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన భవన్ రజాక్ వయస్సు (40), కొంపల్లి లోని అమృత ప్రాజెక్ట్ లో మేస్త్రిరిగా పనిచేసుకుంటూ అందులోనే నివాసం ఉంటున్నాడు. కాగా 11.3.2025 మంగళవారం ఉదయం 9 గంటలకు అమృత ప్రాజెక్టులో భవనం రెండో అంతస్తు లో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో తల, ముక్కుకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు అతనిని కొంపల్లిలోని ఏఆర్కే హాస్పటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం1.30 నిమిషాలకు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనపై అమృత ప్రాజెక్ట్ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వలనే తన భర్త మృతి చెందాడని భార్య పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎస్.ఎస్.సి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు.

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, కలెక్టర్ల కానవరెన్స్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర, జిల్లాల వృద్ధి, పీ4 సర్వే, ప్రజాస్పందనలపై.అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్**




కడప, మార్చి 12 : (విజన్ ఆంధ్ర)ఈనెల 17వ తేదీ నుండి మార్చి 31 తేదీ వరకు జరుగనున్న పదవ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.బుధవారం అమరావతి నుండి...పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, కలెక్టర్ కానవరెన్స్ ,స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీస్ అధికారులు, విద్యా శాఖాధికారులు, సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలోహొసమీక్షించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ. పదవ పరీక్షలకు సంబంధించి సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 619275 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. మొత్తం 3450 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఈ పరీక్షా కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. పరీక్షా ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ సూపరింటెండెంట్ లు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.పదవ పరీక్షల కోసం రాష్ట్ర స్థాయిలో 0866297454 నెం తో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర దివస్ ఏర్పాట్లపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.పీ 4 సర్వే ప్రోగ్రెస్ పై కలెక్టర్లకు అడిగి తెలుకున్నారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. పదవ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు,చేయాలన్నారు.సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు,ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జెరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు,ఇతర ఉన్నతాధికారులతో సహా ఏ ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా చూసుకోవాలని అధికారులనుఆదేశించారు.ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలపై ప్రజాఅభిప్రాయాలను చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు ఇతర జిల్లా అధికారులతో కలిసి (ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం) పి4 పోస్టల్ విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ అజరతయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్,జడ్పీ సీఈఓ ఓబులమ్మా, డి.ఆర్.డి.ఎ పిడి ఆనంద్ నాయక్,మెప్మా పిడి కిరణ్ కుమార్ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర అధికారులు, పాల్గొన్నారు.